ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 29.07.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
2. తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ప్రపంచంలో గేం చేంజర్లుగా మారాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.
3. దేశ శక్తి సామర్థ్యాలను విజయవంతంగా నిరూపించిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్యపై రాజ్య సభలో ఈరోజు ప్రత్యేక చర్చను చేపట్టారు.
4. రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన కొన్ని కేసుల్లో చర్యలు తీసుకోవాలని, మరి కొన్ని కేసుల్లో పరిహారం చెల్లించాలని సంబంధిత అధికారులను NHRC ఆదేశించింది.

MA&UD

హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పురపాలక, నగరపాలక శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని కూడా సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, కోర్ అర్బన్ రీజియన్ లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేసి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి కోరారు.

PN

భట్టి విక్రమార్క

తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళల్లో విద్యను అభ్యసిస్తున్న చదువుకున్న విద్యార్థులు ప్రపంచంలో గేం చేంజర్ గా మారాలనే ఉద్దేశంతో అన్ని వసతులతో కూడిన స్కూళ్లను నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వికారాబాద్ జిల్లా - తాండూర్ నియోజకవర్గంలో భట్టి 2020 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని కులాలను ఏకం చేస్తూ విద్యార్థులు అందరూ ఒకే చోట చదవాలని, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇలా రాష్ట్రంలో 104 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు.

(బైట)

తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచస్థాయిలో భవిష్యత్తులో ఆ విద్యార్థి తీర్చాలన్న సంకల్పంతో స్కూళ్లను నిర్మిస్తున్నట్లుగా తెలిపారు.

స్ట్రింగర్ వికారాబాద్

కామారెడ్డి

రాష్ట్రంలోని ప్రతి మహిళను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మహిళలు సంతోషంగా ఉన్నప్పుడు కుటుంబంతో పాటు సమాజం కూడా బాగుంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పడగానే ఆర్థిక ఇబ్బందులున్న... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, దేశంలో ఎక్కడా లేని విధంగా పేదింటి బిడ్డల కోసం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘ సభ్యులకు 26 వేల కోట్ల రూపాయలు కోటి రూపాయల స్త్రీ నిధి కూడా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ మేరకు కామారెడ్డి జిల్లా దోమకొండలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి కల్యాణ మండపంలో దోమకొండ మండలంలోని 352 మందికి, బీబీపెట్ మండలంలోని 555 మంది లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డులు, నూతన సభ్యుల చేరికకు సంబంధించిన లేఖలను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి పంపిణీ చేశారు.

పిటిసి కామారెడ్డి

BJP-KMM

ఖమ్మం జిల్లాలో బిజెపి బలపడుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. ఈరోజు జిల్లాను సందర్శించిన సందర్భంగా... పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. జిల్లాలోని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారని, మరికొన్ని రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఆయన... స్థానిక సంస్థల్లో బిసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఇచ్చిన హామీలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు యూరియాను పంపిణీ చేసే విషయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

PTC KMM

BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

జోగులాంబ

జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం లోని ఎరువుల దుకాణాలని డిఏఓ (జిల్లా వ్యవసాయ అధికారి)సక్రియ నాయక్ తనికి చేశారు. ఈ సందర్భంగా సక్రియ నాయక్ మాట్లాడుతూ... లైసెన్స్ కలిగిన ఎరువుల డీలర్స్ రైతులకి అవసరం మేరకు ఎరువులను అందుబాటలో ఉంచాలని, పాస్ మెషిన్ ద్వారానే అమ్మకాలు చెయ్యాలని, స్టాక్ బోర్డు ఉంచాలని, ఎంఆర్పీ ధరలకే అమ్మాలని ఆదేశించారు.

పిటిసి జోగులాంబ గద్వాల్

LS RS – SINDOOR

పెహల్గామ్ లో ఉగ్రదాడికి ధీటుగా స్పందిస్తూ భారత్ చేపట్టి, విజయవంతమైన ఆపరేషన్ సిందూర్ పై రాజ్యసభ ఈరోజు ప్రత్యేక చర్చను చేపట్టింది. రక్షణ మంత్రి రాజ్ నాధ్ సింగ్ చర్చను ప్రారంభిస్తూ... పెహల్గామ్ లో 26 మంది అమాయక పౌరులను నిర్దాక్షణ్యంగా చంపిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని జమ్మూ కాశ్మీర్ లో నిన్న జరిగిన ఎన్ కౌంటర్ లో హతమార్చిన భారత సైన్యాన్ని, భద్రతాదళాలను అభినందించారు. ఆపరేషన్ సిందూర్ అనేది ఉగ్రవాదుల స్థావరాలను మట్టుబెట్టి, ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదన్న సందేశాన్ని చాటిచెప్పేందుకు ఉద్దేశించిందని అన్నారు. అలాగే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆపరేషన్ సింధూర్ కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా వందమందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టి, భారత సైనిక దళాలు పాకిస్తాన్ కు ధీటైన సమాధానమిచ్చారని రాజ్ నాధ్ సింగ్ అన్నారు.

(సౌండ్ బైట్ రాజ్ నాధ్ సింగ్)

ఇలా ఉండగా, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ సమయంలో కాల్పుల విరమణ ప్రకటనపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాగా, లోక్ సభలో ఈరోజు ఆపరేషన్ సింధూర్ పై ప్రత్యేక చర్చ జరిగింది. హోం మంత్రి అమిత్ షా చర్చలో పాల్గొంటూ... నిన్న చేపట్టిన ఆపరేషన్ మహదేవ్ లో భారత సైన్యము, సి.ఆర్.పి.ఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీసులు - పెహల్గామ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారని తెలిపారు.

NSD

NHRC

రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన కేసుల్లో జాతీయ మానవ హక్కుల సంఘం చేపట్టిన దర్యాప్తులో భాగంగా కొన్ని కేసుల్లో చర్యలు తీసుకోవాలని, మరికొన్ని కేసుల్లో పరిహారం చెల్లించాలని సంబంధిత అధికారులను NHRC ఆదేశించింది. అంతకుముందు రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన కేసులను రెండు రోజుల పాటు విచారించిన తరువాత NHRC ఛైర్మన్ జస్టిస్ వి.రామసుబ్రహ్మణ్యన్ హైదరాబాదులో విలేకర్లకు ఈ విషయం తెలిపారు. తెలంగాణాలో నాలుగు పోలీసు కస్టడీ మరణాలు, 13 కస్టోడియల్ మరణాలతో సహా, సుమారు 780 కేసులు జాతీయ మానవ హక్కుల కమిషన్ వద్ద పెండింగ్ లో వున్నాయని కూడా ఆయన తెలిపారు. కాగా, NHRC వద్ద ప్రస్తుతం 34 వేలకు పైగా కేసులు పెండింగ్ లో వున్నాయని, వాటిలో రాష్ట్రానికి సంబంధించి 106 కేసులను గత రెండు రోజులుగా విచారించామని, వీటిలో ఎక్కువగా మహిళలు, బాలలు, రైతులు, ఎస్.సి, ఎస్.టి సంక్షేమానికి సంబంధించి కేసులున్నాయని రామసుబ్రహ్మణ్యన్ చెప్పారు.

(బైట్ – రామసుబ్రహ్మణ్యన్)

MSL

UTTAM

రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఎస్.సి, ఎస్.టి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమకుమార్ రెడ్డి... గత ఖరీఫ్, రబీ సీజన్ లో 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేసి, రికార్డు సృష్టించిందని అన్నారు. రైతులకు మద్దతిచ్చే చర్యల్లో భాగంగా

– తమ ప్రభుత్వం నాగార్జున సాగరం ఎడమ కాలువ ద్వారా 3 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసిందని చెప్పారు.

PTC/NLG

WEATHER

రాష్ట్రంలో రాగల ఏడు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. రాగల 24 గంటల్లో రాష్ట్రంలోని ఒకటి, రెండు చోట్ల వర్షాలు కురుస్తాయని కూడా తెలిపింది.

PN

నాగర్‌కర్నూల్

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని శ్రీశైలం ప్రాజెక్టు 7 గేట్లను అధికారులు తెరిచారు. ఎగువన జూరాల, సుంకేశుల నుంచి భారీ ఎత్తున ఇన్ ఫ్లో రావడంతో జూరాల నుంచి దాదాపు 1 లక్ష 20 వేల TMCలు, సుంకేశుల నుంచి లక్షా 10 వేల TMCల చొప్పున నీరు వచ్చి చేరుతుంది.

పిటిసి నాగర్ కర్నూల్

**UTTAM:** State Irrigation Minister Capt N Uttam Kumar Reddy today reaffirmed the Congress government's commitment to farmers' welfare. Addressing the media in Nalgonda after lifting the gates of Nagarjuna sagar dam along with SC and ST Welfare Minister Adluri Laxman, the minister said the Congress has historically championed the cause of agriculture. The Minister said modern temples of India like Nagarjunasagar dam, envisioned by former Prime Minister Jawaharlal Nehru, continue to serve as a lifeline for both Telugu states. The Minister said Telangana has recorded a bumper grain yield of 281 lakh metric tonnes in the last Kharif and Rabi seasons combined — a rare achievement nationwide. In a move to support farmers, the government released 3,000 cusecs of water through the left canal ahead of schedule. He assured that the Congress government will continue to supply sufficient irrigation water to farmers. PTC/NLG   12

**MA&UD:** Chief Minister Revanth Reddy directed the Municipal Administration and Urban Development (MA&UD) department to take steps to make Greater Hyderabad a pollution free city. He asked officials to prepare a comprehensive action plan in this direction keeping in view the requirements of the next 25 years. They were instructed to especially focus on evolving a permanent mechanism to check pollution in the core urban region. The Chief Minister gave directions during a review meeting on the functioning of the MA&UD department in Hyderabad today. He wanted the officials to study the problems in major cities like Delhi, Chennai and Bengaluru before finalising a plan of action to curb pollution. PN 9

**BJP-KMM:** BJP State President N Ramchandra Rao today asserted that BJP is gaining ground in Khammam district, a region once considered a stronghold of communist ideology. He was speaking at a gathering of party activists during his visit to the district. Ramchandra Rao said Khammam is on its way to becoming a BJP bastion, pointing out that communist activists in the region were leaning towards the saffron party, similar to the political shift seen in some States. Criticising the Congress government in Telangana, he accused it of betraying the Backward Classes (BCs) by failing to fully implement the promised 42 per cent reservation in local body elections. He accused Agriculture Minister Tummala Nageswara Rao of misleading farmers on Urea issue. PTC/KMM 10

**CONGRESS:** Telangana Congress Government Whips Adi Srinivas and Birla Illaiah criticised BRS MLC K Kavitha for indulging in "diversionary politics" over the issue of BC reservations. In a strongly worded video statement today, they questioned Kavitha’s decision to launch a hunger strike in Telangana and asked her to fight against the BJP government in Delhi. Srinivas also pointed out that the Congress government has already passed a bill and sent an ordinance to Governor to secure BC reservations which showed its commitment to the cause. PN 7

**SRISAILAM:** Flood inflow from upper catchment areas has pushed the Srisailam reservoir close to its full capacity, prompting authorities to open six spillway gates by 10 feet. Water is now being released downstream towards Nagarjuna Sagar

dam. The reservoir is currently receiving a combined inflow of over 2 lakh 29 thousand cusecs from the Jurala and Sunkesula projects. PTC/NK 5

**WEATHER:** Light to moderate rain or thundershowers are likely to occur at isolated places over Telangana during the next seven days, the Meteorological Centre said today. In a daily weather report the MET office said strong surface winds are likely to occur at isolated places in all districts of Telangana. The southwest monsoon has been weak over the state. Rain occurred at one or two places over Telangana during the last 24 hours, the report added. PN 6

**NHRC:** The National Human Rights Commission has directed the concerned officials for action and in few cases and compensation, in over 100 pending cases relating to Telangana State. NHRC chairman Justice V Ramasubrahmanian, after a two day hearing of Human Rights violation cases in the State, informed this to media in Hyderabad today. He informed about 780 cases from Telangana are pending with the National Human Rights Commission including four cases relating to deaths in police custody and 13 custodial deaths. The Chairman also said the number of Suo moto cases that Commission taking into cognisance are on rise for the past few years. **(Soundbyte- Justice V Ramasubrahmanian).** He said over 34 thousand cases are pending with the NHRC at present. He also said among the 106 cases heard in its two day hearing, most of them related to women and child rights, farmers, education SC and ST welfare cases**. (Soundbyte- Justice V Ramasubrahmanian)**---- MSL 13

**TIGER DAY:** International Tiger Day is being celebrated today. The day is observed globally on the 29th of July every year to preserve tigers' natural habitats and raise public awareness and support for conservation efforts worldwide. On the occasion of Global Tiger Day, Union Environment, Forest, and Climate Change Minister Bhupender Yadav highlighted India's remarkable success in tiger conservation. In a social media post, Yadav mentioned that with 58 reserves and 3 thousand 682 tigers, the country has emerged as an example for the world in tiger conservation.**S /B- BHUPENDER YADAV NSD 8**

**LS RS- SINDOOR:** The Rajya Sabha has taken up special discussion on India's strong, successful and decisive Operation Sindoor in response to the terrorist attack in Pahalgam. Initiating the discussion, Defence Minister Rajnath Singh congratulated the Indian Army and security forces for eliminating three terrorists in Jammu and Kashmir who brutally killed 26 innocent people in the Pahalgam. He stressed that the objective of the Operation Sindoor was to destroy terrorist hideouts and to send a clear message that India adopts a zero tolerance against terrorism. He added that Operation Sindoor's role is highly important in shaping the country's future. He said, in retaliation to cowardly attack on tourists in Pahalgam, the Indian Armed Forces gave a befitting reply to Pakistan and killed more than 100 terrorists. **(SB)** Leader of Opposition in the Rajya Sabha Mallikarjun Kharge questioned the government for the announcement of ceasefire during the Operation Sindoor. In Lok Sabha the special discussion on Operation Sindoor resumed today. Participating in the discussion, Home Minister Amit Shah said that during Operation Mahadev yesterday, the Indian Army, CRPF and Jammu and Kashmir Police neutralised the three terrorists who were involved in the Pahalgam terror attack. He said three rifles were seized from the terrorists which were used in the Pahalgam terror attack. Mr Shah informed that the three terrorists - Suleiman Shah, Jibran and Hamza Afghani - were successfully eliminated. He stated that Prime Minister Narendra Modi acted with unwavering resolve in response and authorised Operation Sindoor. The discussion is underway.**(SB)**

**NSD 21**

**HYDRAA:** HYDRAA today cleared illegal structures along Musi riverbed from Chaderghat Bridge to Osmania Hospital mortuary. The drive targeted unauthorized sheds and constructions that were allegedly being used for shady businesses, including illegal rentals for parking and other commercial trade. Over 9.5 acres of prime riverbed land were reclaimed from three major offenders. Residents had raised concerns about anti-social activities and illegal nurseries flourishing in the encroached zones. PN 6

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy directs Municipal Administration and Urban Development (MA&UD) department to take steps to make Greater Hyderabad a pollution free city.
2. State Irrigation Minister Capt N Uttam Kumar Reddy reaffirms the Congress government's commitment to farmers' welfare. Releases water from Nagarjunasagar dam left canal.
3. Rajya Sabha takes up special discussion on India's strong, successful and decisive Operation Sindoor in response to the terrorist attack in Pahalgam.
4. National Human Rights Commission directs concerned officials for action and in few cases and compensation, in over 100 pending cases relating to Human Rights violation in Telangana State.

**ORDER**

MA&UD – UTTAM – SRISAILAM – LS RS SINDOOR –

**BREAK**

TIGER DAY - BJP KMM – CONGRESS – NHRC –- WEATHER – HYDRAA – OTHER ITEMS IF ANY….